యువత సామాజిక సేవలో ముందుండాలి

యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జెల రమేష్

భీమదేవరపల్లి, మార్చి 09,(వాయిస్ టుడే)బీ భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ హనుమకొండ వారి సౌజన్యంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినటువంటి రక్తా దాన శిబిరంలో రక్తదానం చేసిన యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జెల రమేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే కార్యక్రమంలో యువత ముందుండాలని తన వంతు బాధ్యతగా రక్తదానం చేసి యువతకు ఆదర్శంగా నిలిచారు. రక్తదానం చేసి ప్రమాదంలో ఉన్నవారికి చేయూత నిచ్చిన యువతకి అభినందనలు తెలిపారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహిస్తున్న యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు జక్కుల అనిల్ కుమార్ యాదవును అభినందించారు.

కలకలం రేపిన కానిస్టేబుల్ పవన్ ఆత్మహత్యాయత్నం

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా, తిర్యాణి, వాయిస్ టుడే : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా తిర్యాని పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న టీఎస్ఎస్పి కానిస్టేబుల్ ముద్దసాని పవన్ (25) ఆత్మహత్యాయత్నం చేయడం కలకలం రేపింది. విధి నిర్వహణలో మెలకువగా ఉండడం వల్ల కళ్ల మంట తట్టుకోలేక, ఆ మానసిక ఒత్తిడితో ఆత్మహత్యాయత్నానికి పాలు పడ్డానని పవన్ వెల్లడించారు.

పవన్ ప్రస్తుతం చికిత్స పొందుతున్నారని, అతని ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై పోలీసు ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు.పవన్ స్వస్థలం మంచిర్యాల జిల్లా లక్షెడిపేట్ మండలం రాజంపేట గ్రామంగా గుర్తించారు.తిర్యానీ నుంచి తాండూర్ ఐబి మార్గమధ్యంలో గడ్డి మందు సేవించిన పవన్‌ను సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే తిర్యాని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం మంచిర్యాల ప్రైవేట్ ఆసుపత్రికి ఎస్సై శ్రీకాంత్, ఇతర పోలీసు సిబ్బంది పోలీసులు వాహనంలో తరలించారు.ఈ ఘటనపై పోలీసు ఉన్నతాధికారులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

ఎండిన పంట పొలాల్లో వినూత్న నిరసన

ఎండిన పొలాల్లో బైక్ను తిప్పుతున్న రైతు

కోదాడ: మార్చి 9 (వాయిస్ టుడే ప్రతినిధి): ఎండిన పొలాల్లో బైక్ తిప్పుతూ వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేసిన సంఘటన సూర్యాపేట జిల్లా మునగాల మండలం వేలమర్రి గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే గ్రామానికి చెందిన బట్టుపల్లి సుందరయ్య పంట పొలానికి నీరు అందక ఎండుతున్న విషయమే చూడలేక ఆవేదంతో ఎండుతున్న పొలాల్లో తన ద్విచక్ర వాహనంతో తిప్పడం జరిగింది. దీంతో వాహనం తిప్పుతున్న సంఘటన సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. గతంలో ఎస్సారెస్పీలో ద్వారా నీటినందించి చివరి భూముల వరకు నీరు రావడంతో పంట పొలాలు సశ్యామలంగా పండినాయి అన్నారు. ఈ రబి సీజన్ తొలుత నీటినందిస్తామని షెడ్యూల్ ఖరారు చేసినప్పటికీ చివరి దశకు వచ్చేసరికి అందించకపోవడంతో పొట్ట దశలో పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం ఇప్పటికే పెట్టిన పెట్టుబడులు పూర్తిస్థాయిలో నష్టపోయే అవకాశం ఉందని రైతులు ఈ నీటి విడుదల చేయటంతో బోర్లు బావుల భూగర్భ జలాలు తగ్గి పెట్టిన పంటలు పండించలేని పరిస్థితి నెలకొందని రైతులు బాధను వ్యక్తం చేస్తున్నారు. కౌలు రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి దాపరించిందన్నారు. అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి ఎల్లం స్థితిలో ఉన్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నీటి విడుదల లో సరైన నిర్ణయం తీసుకొని రైతులకు న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

భీమదేవరపల్లిలో ముగ్గు పోసే కార్యక్రమం

భీమదేవరపల్లి, మార్చ్ 09,(వాయిస్ టుడే): భీమదేవరపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు ముగ్గు పోసే కార్యక్రమంలో భాగంగా బొల్లంపల్లి మమత, కేశిరెడ్డి, సత్యవతి పోలు వెంకటమ్మ, ఇల్లు ముగ్గు పోయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చిట్టెంపల్లి ఐలయ్య, మాచర్ల సహనందం, డబ్బా శంకర్, మాచర్ల కుమార్ స్వామి, మారుపాటి శ్రీనివాస్ రెడ్డి, చాగంటి వెంకటేశ్వర్లు, వేముల ఐలయ్య, మారుపాటి సింధు, తాళ్లపల్లి సదానందం, ఎలుక పెల్లి ప్రేమలత, పచ్చునూరి కరుణాకర్ సాతూరి నాగరాజు ఎలుక పెల్లి శ్రీనివాస్ సాతురి వెంకటయ్య బొల్లంపల్లి శ్యామ్ బొల్లంపల్లి రవీందర్ పోలు తిరుపతి పోలు వెంకట్రాజం పోలు రవీందర్ మరియు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పద్మశాలిల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుంది: రాష్ట్రముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి

అఖిలభారత పద్మశాలీల మహాసభకు ముఖ్య అతిథి గా హాజరైన ముఖ్యమంత్రి

ముఖ్యమంత్రి కృతజ్ఞతలు తెలిపిన వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి.

పెద్ద సంఖ్యలో హాజరైన పద్మశాలిలు,నాయకులు

వరంగల్ (వాయిస్ టుడే) మార్చ్ 09: హైదరాబాద్ లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో నిర్వహించిన అఖిల భారత పద్మశాలి మహాసభకు ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్ రెడ్డి, హాజరైనారు. మరియు రాష్ట్ర వ్యయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు టీజీఎండీసీ చైర్మన్ ఈరవత్రి అనిల్ పద్మశాలీ సంఘ నాయకులు, తదితరులు హాజరైనారు.

ఈ కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ పద్మశాలీలు ఆర్థిక, రాజకీయ, ఉపాధి ఉద్యోగ పరంగా అభివృద్ధి చెందేలా క్రియాశీలక నిర్ణయాలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. తమ ప్రభుత్వంలో రైతన్నలకు ఎంత ప్రాముఖ్యత ఇస్తున్నామో, నేతన్నలకు కూడా అంతే ప్రాముఖ్యత ఇవ్వాలన్న విధానపరమైన నిర్ణయంతో ఉన్నామని అన్నారు. పద్మశాలీలు ఆత్మగౌరవంలోనే కాదు, త్యాగంలోనూ ముందుటారని అయన అన్నారు.

టైగర్ నరేంద్ర త్యాగం లేకుండా మలిదశ తెలంగాణ ఉద్యమం ముందుకు సాగలేదనేది నిజం అన్నారు.కాంగ్రెస్ పార్టీ పద్మశాలీలను రాజకీయంగా ప్రోత్సహించిందన్నారు. తాము అధికారంలోకి వచ్చాక కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి

తెలంగాణలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ (ఐఐహెచ్‌టీ) సాధించడమే కాకుండా దానికి కొండా లక్ష్మణ బాపూజీ పేరు పెట్టుకున్నాం. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఆదర్శమూర్తిగా నిలిచిన లక్ష్మణ్ బాపూజీ పేరును ఆసిఫాబాద్ మెడికల్ కాలేజీకి పెడతామని ప్రకటించారు. తెలంగాణ సాధన, తెలంగాణ నిర్మాణంలో పద్మశాలీలది గొప్ప పాత్ర అని ముఖ్య మంత్రి కొనియాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించి చూపిస్తానన్నారు. ఈ రాష్ట్రంలోని 65 లక్షల మంది మహిళా సంఘాల సభ్యులకు ఏడాదికి రెండు చీరలు ఇచ్చేలా ఒక కోటి 30 లక్షల చీరలు పద్మశాలీలకు బతుకమ్మ చీరలను ఆర్డర్ ఇచ్చామన్నారు.

మహారాష్ట్రలోని షోలాపూర్ లో మన పద్మశాలీలు చాలా మంది అక్కడ ఉన్నారని, పద్మశాలీ ఆత్మగౌరవాన్ని నిలిపేలా మార్కండేయ భవనం నిర్మాణానికి తెలంగాణ ప్రభుత్వం కోటి రూపాయలు ఇచ్చి సహకరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. పద్మశాలిల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ముందుకు వెళ్తున్నానని సీఎం చెప్పారు.

పద్మశాలీల అభ్యున్నతి కొరకు, ఆర్థికంగా ఎదగడానికి గాను తెలంగాణ రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా పద్మశాలి కార్పొరేషన్ ను ఏర్పాటుచేసి రాష్ట్రంలోని పద్మశాలి లందరికీ భరోసా కల్పించమని అన్నారు. కార్యక్రమంలో పద్మశాలీల అభ్యున్నతికి కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నీ తెలంగాణ పద్మశాలి మహాసభ ద్వారా గ్రేటర్ వరంగల్ నగర మేయర్, మాజీ రాజ్యసభ సభ్యురాలు గుండు సుధారాణి పద్మశాలీలందరి తరపున ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. అంతేకాకుండా దేశంలో ఏ రాష్ట్రంలో నిర్వహించనీ విధంగా మన తెలంగాణ రాష్ట్రంలో బీసీ కుల గణనను చేపట్టి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని హామీ ఇచ్చినందులకు కూడా రేవంత్ రెడ్డి కి గుండు సుధారాణి ధన్యవాదాలు తెలియజేసినారు.

బండ్ల లక్ష్మమ్మ మృతి.... దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన డిసిసిబి డైరెక్టర్ చావా వేణు

పాలేరు,మార్చి 9(వాయిస్ టుడే) నియోజకవర్గంలోని మేడిదేపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బండ్ల సురేష్ మాతృమూర్తి లక్ష్మమ్మ ఆదివారం మృతి చెందడంతో డీసీసీబీ డైరెక్టర్ చావా వేణు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. తొలుత పార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు లచ్చి రెడ్డి, మాజీ సర్పంచ్ మంచా నాయక్, మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు ఆర్మీ రవి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ను అవమానించిన వాళ్ళను శిక్షించాలి

మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి మార్చ్9: జగిత్యాల్ జిల్లా మెట్టుపల్లి పట్టణంలోని గోరుమంతుల ప్రవీణ్ కుమార్ సారంగాపూర్ మండలం నాగనూర్ అనే గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని అవమానపరచిన దుండగులను గుర్తించి వాళ్ళను చట్టప్రకారంగా శిక్షించాలి. దోషులు ఎంతటి వారైనా వారిని కఠినంగా శిక్షించాలి. పోలీసు ఉన్నతఅధికారులు త్వరితగతిన స్పందించి విచారించి దోషులను కనిపెట్టి శిక్షించాలని లేదంటే చలో నాగనూర్ పిలునిస్తామని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం మెటుపల్లి మండలాధ్యక్షులు గోరుమంతుల ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేసారు.

ప్రాచీన ఆలయాల సందర్శన

జిల్లా ప్రధాన న్యాయమూర్తి గుంత రాజగోపాల్

పాలేరు, మార్చి 9 (వాయిస్ టుడే)....నియోజకవర్గంలోని నేలకొండపల్లి మండల కేంద్రంలోని ప్రాచీన ఆలయాలను ఆదివారం ఖమ్మం జిల్లా ప్రధాన న్యాయమూర్తి గుంత రాజగోపాల్ కుటుంబసభ్యులతో కలిసి సందర్శించారు.వారు భీమేశ్వరాలయం, ఉత్తరేశ్వరాస్వామి ఆలయం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రధాన వాగ్గేయకారులు కంచర్ల గోపన్న నివాసాన్ని సందర్శించారు. ధ్యానమందిరాన్ని పరిశీలించి, అక్కడి కుడ్య చిత్రాలు, పురాతన బావి గురించి వివరాలు అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా పూజారులు దివాకర్, సౌమిత్రి, రమేష్ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం ఆయనను ఘనంగా సన్మానించారు.తదుపరి బౌద్ధ స్థూపాన్ని సందర్శించి స్థూపం ప్రాముఖ్యత, చారిత్రక విశేషాల గురించి అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆధ్యాత్మికతకు కేంద్ర బిందువైన నేలకొండపల్లి ప్రాచీన దేవాలయాలు, భౌద్ధ స్తూపం సందర్శించడం ఎంతో సంతోషాన్ని కల్గించిందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

జిల్లా కోర్టులో వెయిటింగ్ హాల్స్ ప్రారంభించిన హైకోర్టు న్యాయమూర్తి నందా సూరేపల్లి

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి 9: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలో తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి నందా సూరేపల్లి ఆదివారం నూతనంగా నిర్మించిన వెయిటింగ్ హాల్స్ ను ప్రారంభించారు. కోర్టుకు విచారణ నిమిత్తం వచ్చే ప్రజలకు మెరుగైన సౌకర్యాలను అందించడానికి, న్యాయ సేవలకు మరింత వృద్ధి కలిగించేందుకు ఈ హాల్స్ ఎంతో ఉపయోగకరమని ఆమె అన్నారు. కోర్టు పనులు పూర్తి అయ్యేంతవరకు కాక్షిదారులకు, న్యాయవాదులకు విశ్రాంతి కోసం వీటిని ఏర్పాటు చేయడం గొప్ప ముందడుగుగా అభివర్ణించారు.

ఈ సందర్భంగా జస్టిస్ నందా సూరేపల్లి మాట్లాడుతూ, "న్యాయ సేవలు ప్రజలకు మరింత చేరువ కావడానికి మౌలిక సదుపాయాల అభివృద్ధి ఎంతో అవసరం. న్యాయ వ్యవస్థను బలోపేతం చేయడంలో ప్రభుత్వ న్యాయసేవల సంస్థల భాగస్వామ్యం ఎంతో ప్రాముఖ్యం కలిగి ఉంది. న్యాయ సేవలను అందుబాటులోకి తేవడంలో, లీగల్ అవేర్‌నెస్ కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టడంలో న్యాయవాదులు కీలక పాత్ర పోషిస్తున్నారు" అని పేర్కొన్నారు.

అంతేకాకుండా, ఆర్బిట్రేషన్, మీడియేషన్, కన్సిలియేషన్ కేంద్రాల ఏర్పాట్ల వల్ల న్యాయ వ్యవస్థపై భారం తగ్గి, కేసుల విచారణ వేగంగా జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు. న్యాయపరమైన వివాదాలను కోర్టు వెలుపల పరిష్కరించేందుకు ఈ విధానాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని, ప్రజలు వీటిని ఎక్కువగా వినియోగించుకోవాలని సూచించారు. కాగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు పరిధిలోని న్యాయస్థానాల్లో కేసుల విచారణకు వచ్చే పౌరులు, న్యాయవాదులకు సౌకర్యంగా ఉండే విధంగా ఈ వెయిటింగ్ హాల్స్ నిర్మించారని, న్యాయ సేవల విస్తరణలో ఇదొక ముఖ్యమైన అభివృద్ధి కృషిగా భావించవచ్చని పలువురు న్యాయమూర్తులు, న్యాయవాదులు అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బిరుదు రాజు రోహిత్ రాజు, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ జి. భానుమతి, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి బత్తుల రామారావు, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కే. సాయి శ్రీ, భద్రాచలం జూనియర్ సివిల్ జడ్జి శివ నాయక్, మణుగూరు జూనియర్ సివిల్ జడ్జి కె. సూరి రెడ్డి, దమ్మపేట జూనియర్ సివిల్ జడ్జి డాక్టర్ బి. భవాని తదితరులు పాల్గొన్నారు. అనంతరం కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ నేతృత్వంలోని న్యాయవాదుల బృందం హైకోర్టు న్యాయమూర్తి నందా సూరేపల్లిని ఘనంగా సత్కరించారు. న్యాయ సేవల్లో మార్పులు తీసుకురావడం, మౌలిక సదుపాయాల పెంపు, ప్రజలకు మెరుగైన న్యాయ సేవలను అందించడానికి తీసుకుంటున్న చర్యలను కొనియాడారు.

ఇందులో భాగంగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయ సేవల సంస్థ ఆధ్వర్యంలో లీగల్ అవేర్‌నెస్ కార్యక్రమాలు, లీగల్ ఎయిడ్ సర్వీసెస్, పేద ప్రజలకు, మహిళలకు, అవసరమైనవారికి ఉచిత న్యాయ సహాయ కార్యక్రమాలపై చర్చించారు. న్యాయ సేవలు అందరికీ సమానంగా అందాలని, ప్రజలు తమ హక్కులను తెలుసుకుని వాటిని సాధించేందుకు న్యాయ పరమైన మార్గాలను సద్వినియోగం చేసుకోవాలని హైకోర్టు న్యాయమూర్తి సూచించారు. అంతేకాక, జిల్లా న్యాయ శాఖ సిబ్బంది కూడా హైకోర్టు న్యాయమూర్తి నందా సూరేపల్లిని సన్మానించి, న్యాయ వ్యవస్థలో తీసుకువస్తున్న మార్పులకు మద్దతుగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు తోట మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఎంఎస్ఆర్ రవిచంద్ర, కార్యవర్గ సభ్యులు దూదిపాల రవికుమార్, మహమ్మద్ సాదిక్ పాషా, ఎస్. ప్రవీణ్ కుమార్, మహిళా ప్రతినిధి నల్లమల ప్రతిభ, సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు, జిల్లా కోర్టు చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మోహన్ దాస్, జిల్లా న్యాయశాఖ సిబ్బంది అధ్యక్షుడు రామిశెట్టి రమేష్, దీకొండ రవికుమార్ , ,లగడపాటి సురేష్, మీనా కుమారి,ప్రమీల కృష్ణకుమారి, యాదా రమణ, మల్లికార్జున్, సత్యనారాయణ, ఎస్. రామకృష్ణ, సిద్ధార్థ, జిల్లా కోర్టు సిస్టం ఆఫీసర్ నరేష్,కోర్టు సిబ్బంది, న్యాయవాద గుమస్తాలు పాల్గొన్నారు.